## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:09 | సోమవారం ఆగస్ట్ 17, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# ఇన్‌స్టాలో కొత్త పోస్టు... స్నేహితులతో ప్రధాని మోదీ

- స్నేహితులతో ప్రధాని మోదీ.. ఇన్‌స్టాలో కొత్త పోస్టు
- స్నేహితులతో గడిపిన ఆహ్లాదకర క్షణాలను గుర్తుచేసుకున్న మోదీ
- తొలిసారి స్నేహితులతో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న ప్రధాని
- సాధారణ కార్యక్రమాలకు భిన్నంగా మోదీ వ్యక్తిగత ఫొటోలు వైరల్
- మోదీ పోస్టుకు నెటిజన్ల నుంచి విశేష స్పందన
- స్నేహపూర్వకంగా కనిపిస్తున్న చిత్రాలతో ప్రత్యేక ఆకర్షణ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా మరో ఆసక్తికరమైన పోస్టును పంచుకున్నారు. తన స్నేహితులతో కలిసి ఉన్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, వారితో గడిపిన ఆహ్లాదకరమైన క్షణాలను గుర్తుచేసుకున్నారు.
ప్రధాని మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ ఫొటోలను అభిమానులు, అనుచరులతో పంచుకున్నారు. సాధారణంగా అధికారిక కార్యక్రమాలు, ప్రభుత్వ సమావేశాలు, విదేశీ పర్యటనలకు సంబంధించిన చిత్రాలను షేర్ చేసే మోదీ.. ఈసారి స్నేహితులతో ఉన్న ఫొటోలను పోస్ట్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.
ఈ పోస్టుకు నెటిజన్ల నుంచి స్పందన లభిస్తోంది. ప్రధాని వ్యక్తిగతంగా, స్నేహపూర్వకంగా కనిపిస్తున్న ఈ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



## సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా



- సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా
- వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా అడ్డుకున్నారని ఆరోపణ
- ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని అవమానించారని విమర్శ
- వందేమాతరాన్ని అవమానించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఇటువంటి చర్యలు సిగ్గుచేటని అమిత్ షా వ్యాఖ్య
- రాజస్థాన్ చిత్తోర్‌గఢ్ ర్యాలీలో కాంగ్రెస్‌పై విమర్శలు
- అమిత్ షా పర్యటనకు ముందు విద్యార్థులు, కాంగ్రెస్ నేతల అదుపు
- పేపర్ లీక్‌లు, విద్యార్థులపై దాడులపై నిరసనకు ప్రయత్నం
- అరెస్టులకు నిరసనగా పోలీస్ స్టేషన్ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు,

2లో

## దేశ భద్రత విషయంలో రాజీ లేదు: బండి సంజయ్



దేశ భద్రత విషయంలో మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) శిక్షణ కేంద్రంలో గార్డ్స్ కుటుంబాల కోసం నిర్మించిన 48 గృహ సముదాయాలను ఎన్ఎస్‌జీ డైరెక్టర్ జనరల్ సంజయ్ సింఘాల్‌తో కలిసి కేంద్ర మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో అక్రమ వలసలను నిరోధించడంతోపాటు ఉగ్రవాదులు, తీవ్రవాదుల నిర్మూలనలో ఎన్ఎస్‌జీ కమాండోలు, ఇతర జవాన్ల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. నిరంతరం సరిహద్దుల్లో దేశ భద్రతను కాపాడుతున్న జవాన్ల కుటుంబాలు సురక్షితంగా.. సౌకర్యంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని... సరిహద్దు భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నిఘా వ్యవస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు.

2లో

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

## సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులతో క్యూలైన్లు కిటకిట

- రింగురోడ్డు నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు భక్తుల క్యూ
- సర్వదర్శనానికి సుమారు 14 గంటల సమయం
- రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల్లో దర్శనం
- భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు అందజేత
- శనివారం శ్రీవారిని దర్శించుకున్న 90,293 మంది భక్తులు
- హుండీ కానుకలు రూ.3.81 కోట్లు
- వసతి గదుల కోసం కొనసాగుతున్న భక్తుల రద్దీ
- రింగురోడ్డులో భక్తుల రద్దీ

2లో




## జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్‌కు తీరికలేదా?: ఎంపీ కలిశెట్టి



అమరావతి: స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసేందుకూ వైకాపా అధ్యక్షుడు జగన్‌కు తీరిక లేదా? అని తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రశ్నించారు.

2లో

## రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొని యువతి మృతి



రెజిమెంటల్ బజార్: తల్లిదండ్రులతో కలిసి రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొన్న ఘటనలో ఓ యువతి మృతి చెందింది.

2లో

# కేసీఆర్ సభకు రావాలి.. సూచనలివ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

## 'ఫ్యామిలీ జస్టిస్'కు బదులు 'సోషల్ జస్టిస్' చేస్తున్నాం: సీఎం




- సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలి
- కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు సభకు రావాలని పిలుపు
- కేసీఆర్ అనుభవం, సలహాలు, సూచనలు మాకు అవసరం
- పరకాలలో రూ.484 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- 100 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల ప్రారంభం
- నిరుద్యోగులు ధర్నాలు, ర్యాలీలతో సమయం వృథా చేసుకోవద్దు
- నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తాం

పరకాల: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాలలో రూ.484 కోట్లతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వంద పడకల ఆస్పత్రితో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని.. కేసీఆర్ కూడా హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. "బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చిద్దామని కేటీఆర్, హరీశ్‌రావు కోరుతున్నారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. కేసీఆర్‌తో పాటు వారిద్దరూ సభకు రావాలి.

2లో



## కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి

తణుకు: పశ్చిమగోదావరి జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కాల్వలోకి కారు దూసుకెళ్లిన ఘటనలో నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతిచెందగా.. ఒకరు గల్లంతయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఇరగవరం మండలం అయితంపూడి లాకుల సమీపంలో ఆదివారం ఉదయం అదుపు తప్పిన కారు నరసాపురం పంట కాలువలోకి దూసుకెళ్లింది.

2లో

## ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు మామను కొట్టి చంపేశాడు!



2లో

# డ్వాక్రా కమ్యూనిటీ ఎనిమేటర్లకు ప్రతిభ పురస్కారాలు




**ఆచంట ఆగష్టు 16 జనసముద్రం ప్రతినిధి**
డ్వాక్రా కమ్యూనిటీ ఎనిమేటర్ల సేవలను గుర్తించి వారికి ప్రతిభ పురస్కారాలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మార్టేరు శ్రీ వేణుగోపాల ఆడిటోరియం లో శనివారం ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కమ్యూనిటీ ఎనిమేటర్లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధిలో కమ్యూనిటీ ఎనిమేటర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళా సంఘాలకు చేరువ చేయడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి సత్కరించడం ద్వారా మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షలతో ఆలయ పునఃనిర్మాణం- భూమిపూజ చేసిన మంత్రి దంపతులు.

### ఎన్నికల హామీ నెరవేర్చిన మంత్రి నారాయణ. 50వ డివిజన్‌లో పండగ వాతావరణం



**నెల్లూరు:ఆగస్ట్ 16: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలోని 50వ డివిజన్ బుజ్జమ్మ రేవు సమీపంలో సిద్ధి వినాయక ఆలయ పునఃనిర్మాణానికి సతీమణి రమాదేవితో కలిసి మంత్రి నారాయణ ఆదివారం భూమి పూజ చేశారు. మంత్రి దంపతులకు నగర టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కపిర రేవతి,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు దంపతులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.గతంలో ఇక్కడ నాలుగు గోడలతో మాత్రమే ఉన్న చిన్న ఆలయాన్ని నిరుపేదలైన స్థానికులు అభివృద్ధి చేయలేక వదిలేశారని, ఎన్నికల ప్రచారంలో కపిర రేవతి, సీనయ్య కోరిక మేరకు తాను ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల్లో భక్తిభావం పెరిగిన నేపథ్యంలో ఈ ఆలయ నిర్మాణ పనులను బాధ్యులు వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.స్థానిక రజకుల ఆకాంక్ష మేరకు సమీపంలోని చాకలి రేవు అభివృద్ధిపై కూడా మంత్రి కీలక ప్రకటన చేశారు.అక్కడ ఇప్పటికే కొన్ని గదుల నిర్మాణాలు పూర్తి కాగా, మిగిలిన గదులను కూడా త్వరితగతిన పూర్తి చేసి అందించాలని మున్సిపల్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు..ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత,కమిషనర్ నందన్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు,నగర టీడీపీ మహిళావిభాగం అధ్యక్షురాలు కపిర రేవతి,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్థమవుతోందా ట్రంప్.. ఒడిస్సీ సందేశం!

ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ఓ చల్లటి కబురు చెప్పారు. ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగిసిపోతుందన్నదే ఆ చక్కటి మాట! అంతర్జాతీయ సమాజం కోరుకుంటున్నదే అది కదా! ఆ యుద్ధ పరిసమాప్తినే సమస్త దేశాలూ ఆకాంక్షిస్తున్నాయి. ప్రపంచ ప్రజలూ అందుకోసమే ప్రతీక్షిస్తున్నారు. కళారూపాలు ఆ ఆరాటాన్నే వ్యక్తం చేస్తున్నాయి, ప్రతిబింబిస్తున్నాయి. ఇదిగో, ఈ మధ్యే విడుదలై ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న హాలీవుడ్ చిత్రం 'ఒడిస్సీ' కూడా మానవాళి అభిమతాన్ని చెప్పకనే చెప్పింది: యుద్ధం వద్దు, శాంతి ముఖ్యం.
ఇంతకుముందు 'ఇంటర్ స్టెల్లార్', 'ఓపెన్ హైమర్' వంటి సినిమాలతో చలనచిత్ర జగత్తులో తనకంటూ ఒక విశిష్ట స్థానాన్ని సృష్టించుకున్న క్రిస్టోఫర్ నోలన్ ఈ 'ఒడిస్సీ' దర్శకుడు. మౌఖిక సంప్రదాయంలో ప్రజల నోళ్లలో నానుతున్న ఒక గ్రీక్ పుక్కిటపురాణాన్ని తన 'ఒడిస్సీ'కి కథగా నోలన్ ఎంచుకున్నాడు. అసలు నిజంగా ఉన్నాడో లేడో తెలియని ప్రాచీన గ్రీక్ వాగ్గేయకారుడు హోమర్ మూడువేల సంవత్సరాల క్రితం రాసినట్టు చెబుతున్న 'ఒడిస్సీ' అనే కావ్యం ఈ నాటి అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో ఐమాక్స్ ఫార్మాట్‌లో చలనచిత్రంగా ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక కళాత్మక విచిత్రం. సౌందర్యాత్మక విచిత్రమది. నోలన్ 'ఒడిస్సీ'లో ఉగ్రరూతలూగించే దృశ్యాలు లేవు. భయంకరమైన యుద్ధాలు లేవు. సినిమా విజయానికి సాధారణంగా కావలసిన పటాటోపం కూడా ఏమీ లేదు! అయినప్పటికీ, లేదా అందువల్లే ఈ 'ఒడిస్సీ'కి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇందుకు ఒక కారణం అంతకుముందు తెలిసినా తెలియకపోయినా స్వభావరీత్యా కథ సార్వజనీనం కావడమే. ఆ కథ ప్రతి దేశ చరిత్రతోనూ ఎంతో కొంత ప్రాసంగికత కలిగి ఉండడం మరో కారణం. మరీ ముఖ్యంగా ఈ చిత్ర కథనంతో ప్రేక్షకులు ఏదో ఒక దశలో తమను తాము గుర్తించగలగడం! జీవితంలో చాలా సాధించేశాం అనుకున్న తర్వాత ఇంకా ఏముంది సాధించడానికి అన్న మీమాంస మొదలవుతుంది, లేదా జీవన పోరాటంలో మన చుట్టూ ఉన్న మనవాళ్లు చివరివరకూ ఉంటారని ఆశిస్తే వారంతా పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఆకస్మికంగా మనకు దూరం కావచ్చు. విజయ తీరాలు దాటేసిన తర్వాత ఒంటరిగా మిగిలిపోవచ్చు, ఎటుపోవడానికీ పాలుపోని సమయంలో అనూహ్యంగా ఎవరో వచ్చి కాసింత బాసటగా నిలవచ్చు. జీవితంలో ఏదో సాధించడానికి ఎక్కడెక్కడికో ఒంటరి ప్రయాణం చేస్తుంటే ఇంటివాళ్ల పరిస్థితి జ్ఞప్తికి వచ్చి మానసికంగా అశాంతికి గురి కావచ్చు; తీరా ఇంటికి వచ్చాక మనవాళ్లకు మనమే సుదూరతీరాల నుంచి వచ్చిన అపరిచితుల్లా కనిపించవచ్చు... ఈ దశలన్నిటినీ 'ఒడిస్సీ' చిత్రంలోని కథానాయకుడు ఒడిస్సియస్ అనుభవిస్తాడు.

# దేశ భద్రత విషయంలో రాజీ లేదు: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి
ప్రధాని నాయకత్వంలో కేంద్ర హోంశాఖ మార్గదర్శకత్వంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఆధునికీకరణతో పాటు జవాన్ల సంక్షేమానికి ఆధునిక గృహ వసతి, వైద్య సదుపాయాలు, పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు.

# జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్‌కు తీరికలేదా?:

మొదటిపేజీ తరువాయి
"జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్ బద్ధకించారు. ఆస్పత్రిలో ఉన్న 84 ఏళ్ల సీతారావమ్మ జెండా పట్టుకుని దేశభక్తిని చాటారు. ఆమెను చూసి జగన్ సిగ్గుపడాలి. జాతీయ జెండా అంటే ఆయనకు ఎంత గౌరవమో నిన్నే తెలిసింది. జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు" – కలిశెట్టి అప్పలనాయుడు
"రౌడీలు, గంజాయి బ్యాచ్‌ను పరామర్శించేందుకు జగన్‌కు తీరిక ఉంటుందా? ఆయనకు అక్రమ సంపాదన అనే భావన తప్ప దేశభక్తి లేదు. జగన్‌లాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడు" – పంచుమర్తి అనురాధ

# రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొని యువతి మృతి

మొదటిపేజీ తరువాయి
ఈ విషాదకర ఘటన మౌలాలి రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్ గౌడ్ కథనం ప్రకారం.. జనగామ జిల్లా నేరేడుమెట్లకు చెందిన ప్రకాశ్, జ్యోతి దంపతులు కొంతకాలంగా మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె మానస (20) నెల రోజుల క్రితమే నర్సు శిక్షణ పూర్తి చేసుకుంది.
కుటుంబ సభ్యులు కలిసి జనగామలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి.. గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. మౌలాలి రైల్వేస్టేషన్ వద్ద తల్లిదండ్రులతో కలిసి రైలు దిగిన మానస.. రెండో నంబరు ప్లాట్‌ఫాం నుంచి 1వ నంబరుకు వెళ్లేందుకు పట్టాలు దాటుతుండగా అదే సమయంలో దూసుకొచ్చిన విశాఖ- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ మార్చురీకి తరలించారు. రెప్పపాటులో జరిగిన ఈ విషాద ఘటనతో ఆమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

# అస్సాం సీఎంకు బెదిరింపు.. నిందితుడి అరెస్టు



రూ.కోటి ఇస్తే అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ(ఎఱమిఖత్ఖు దీఱంఖు ఞఖతీఖు)ను హత్య చేస్తానని సామాజిక మాధ్యమంలో బెదిరించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. గువాహటి(+బఖుఫ్ఘ్ఖఱ)లోని ఖానాపారా వెటర్నరీ అండ్ అగ్రికల్చరల్ మైదానంలో సీఎం హిమంత బిశ్వ శర్మ శుక్రవారం మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుండగా.. లైవ్ చాట్ సెక్షన్‌లో సదరు వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు.
పార్టీ కార్యాలయంలో.. మమతా బెనర్జీ సన్నిహితుడి ఆత్మహత్య
వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడితోపాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఆ చాట్‌లో నిందితుడు పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని మొరిగావ్ జిల్లాకు చెందిన అబ్దుల్ ముతలెబ్‌గా గుర్తించారు.

# భోగాపురం విమానాశ్రయ అంతర్గత భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విజయనగరం రూరల్: భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఈనెల 17న విమాన సర్వీసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అరైవల్, డిపార్చర్ వద్ద వాహనాల పార్కింగ్, వీఐపీల వాహనాల పార్కింగ్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది చేపడుతున్న అంతర్గత భద్రత ఏర్పాట్లను ఎస్పీ ఏఆర్.దామోదర్ పర్యవేక్షించి, అధికారులకు భద్రతాపరమైన పలు సూచనలు చేశారు. విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, ప్రధాన రహదారులు, జంక్షన్లు, పార్కింగ్ ప్రాంతాల్లో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఎస్పీ తెలిపారు. విమానాశ్రయం పరిసరాల్లో నిరంతర పెట్రోలింగ్, సీసీటీవీ పర్యవేక్షణ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా, డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపడతామని, అత్యవసర పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు.
విమానాశ్రయం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం వైపు నుంచి వచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విమానాశ్రయ మార్గంలో బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి విమానాల్లో వచ్చేవారు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల వాహనాలు నిలిపే స్థలాలను, వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించి, అధికారులకు ఎస్పీ ఏఆర్. దామోదర్ పలు సూచనలు చేశారు. అంతర్గత భద్రత విధులు నిర్వహించే సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహించాల్సిన విధులు గురించి భద్రతాపరమైన సూచనలు చేశారు. ప్రయాణికుల లగేజ్‌లను, పాస్‌పోర్ట్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ప్రయాణికులు, లగేజ్ పట్ల ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ఎయిర్ పోర్ట్ ఆవరణలో భద్రత విధులు, ట్రాఫిక్, ఇమ్మిగ్రేషన్ విధులను నిర్వహించేందుకు త్వరలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బందిని నియమిస్తామని ఎస్పీ తెలిపారు.
అనంతరం, ఎయిర్ పోర్ట్ ఆవరణలోని వీఐపీ లాంజ్‌లను, వెయిటింగ్ లాంజ్, బ్యాగేజ్, కమాండ్ కంట్రోల్ ప్రాంతాలను పరిశీలించారు. ఎస్పీ వెంట భోగాపురం సీఐ కే.దుర్గా ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏవీ లీలారావు, ట్రాఫిక్ సీఐ రాము, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# కేసీఆర్ సభకు రావాలి..

## సూచనలివ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
కేంద్ర మంత్రిగా, సీఎంగా విధులు నిర్వహించిన కేసీఆర్ అనుభవం, సలహాలు మాకు కావాలి. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ఆదాయం సరిపోతోంది. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాం. ఈ 32 నెలల్లో మూడు రోజులైనా సెలవు తీసుకున్నానా?
యువత ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ సాధించుకున్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ కుటుంబం యువతను రెచ్చగొట్టింది. ఇటీవల తెలంగాణ భవన్‌లో చేపట్టిన రక్తదాన కార్యక్రమంలో కేటీఆర్, హరీశ్‌రావు ఒక్క చుక్క రక్తం ఇవ్వలేదు. బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తం ఇస్తే.. అమ్ముకుని రూ.కోట్లు సంపాదించారు.
నిరుద్యోగుల కోసం నేనున్నా..
నిరుద్యోగులు ధర్నాలు, ర్యాలీలు చేసి సమయం వృథా చేసుకోకండి. ధర్నాల్లో పాల్గొంటే కేసులతో భవిష్యత్ నాశనమవుతుంది. నిరుద్యోగుల కోసం నేనున్నా.. మీకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తా. కేసీఆర్.. 'ఫ్యామిలీ జస్టిస్' చేస్తే.. నేను సోషల్ జస్టిస్ చేశాను. కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబానికే లాభం.. నేను ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది" అని రేవంత్ అన్నారు

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

మొదటిపేజీ తరువాయి
తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ ఆదివారం కూడా కొనసాగింది. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, నారాయణగిరి షెడ్లు నిండి రింగురోడ్డు, శిలాతోరణం నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. భక్తులను విడతలవారీగా సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు. వీరికి 14 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. క్యూలైన్‌లోని భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలను శ్రీవారి సేవకులు అందిస్తున్నారు. సర్వదర్శన క్యూలైన్లను ఎప్పటికప్పుడు తితిదే ఉన్నతాధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు అందిస్తున్నారు. రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. శ్రీవారిని శనివారం 90,293 మంది భక్తులు దర్శించుకున్నారు. హుండీ కానుకలు రూ.3.81 కోట్లు లభించాయి. వసతి గదుల కోసం రద్దీ కొనసాగుతోంది. యాత్రికుల వసతి సముదాయంలో భక్తులు కిటకిట లాడుతున్నారు.

# సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా (ఆూఎశ్ ాష్ఖుష్ప్త) విమర్శలు గుప్పించారు. శనివారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా సోనియా (ాశీఅఱఖు +ఖఅస్త్రఱ) అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ ఘటనను దేశ ప్రజలందరూ కళ్లారా చూశారని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని అవమానించారని మండిపడ్డారు. ఆ పార్టీని దేశ ప్రజలు ఎన్నటికీ క్షమించరని అన్నారు. వందేమాతరాన్ని (ఖుఅఎవ మీఖ్ఖుతీఖుఎ) అవమానించినందుకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు సిగ్గుచేటని విమర్శించారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.
**పోలీసుల అదుపులో విద్యార్థులు..**
అమిత్ షా పర్యటనకు ముందు కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు విద్యార్థులను రాజస్థాన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమిత్‌షా ర్యాలీ నేపథ్యంలో నిరసన చేపట్టడానికి విద్యార్థులతో పాటు ఇరవై నాలుగు మంది కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు. పేపర్ లీక్‌లు, ఢిల్లీలో విద్యార్థులపై దాడులపై కేంద్రమంత్రి స్పందించాలని డిమాండ్ చేస్తూ.. నిరసన చేపట్టారు. దీంతో వారిని అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. ఈ అరెస్టులకు నిరసనగా వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు.

# కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి

మొదటిపేజీ తరువాయి
ఈ ప్రమాదంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు. ఆదివారం సాయంత్రానికి నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరొకరి కోసం గాలిస్తున్నారు.
ఈ ప్రమాదంలో కోనసీమ జిల్లా మలికిపురం మండలం మోరికి చెందిన పోతుల లక్ష్మీభానువికాస్ (18), నాగిరెడ్డి దుష్యంత్ సాయి(18), చెరుకూరి రాజారాం చరణ్ (16), అమలాపురంలోని చాకూరుకి చెందిన నాగాబత్తుల సాయిసూర్యతేజ (19), పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలోని చింతపర్రుకి చెందిన వీరమల్లు సాయి వెంకటకిరణ్ (18) గల్లంతయ్యారు. ఆచంట మండలం వల్లూరుకి చెందిన మట్టా సంతోష్ ప్రాణాలతో బయటపడ్డాడు.
**కొనసాగుతున్న గాలింపు**
వీరంతా పెరవలిలో వివాహ వేడుకకు హాజరై తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. పెరవలి నుంచి నరసాపురం బయలుదేరగా మార్గంమధ్యలోని ఓగిడిలో స్నేహితుడిని కలిశారు. అక్కడి నుంచి అయితంపూడి మీదుగా వెళ్తుండగా నరసాపురం వైపు తిరిగే క్రమంలో లాకుల వద్ద కారు అదుపు తప్పి ఎదుట పంట కాలువలోకి దూసుకెళ్లింది. శనివారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో వర్షం పడుతుండగా ప్రయాణ సమయంలో ఎదురుగా ఉన్న కాలువను గమనించకపోవడంతో కారు నేరుగా కాలువలోకి దూసుకెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో కాలువలో నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో ప్రవాహ వేగానికి కారు సుమారు 100 మీటర్ల దూరం కొట్టుకుపోయింది. సంతోష్ చెట్టు కొమ్మను పట్టుకోవడంతో స్థానికులు కాపాడారు.
హుటాహుటిన పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా అయితంపూడి లాకుల వద్ద భానువికాస్, మరికొంతదూరంలో సాయివెంకటకిరణ్, నెగ్గిపూడి లాకుల వద్ద దుష్యంత్ సాయి, మార్టేరు సమీపంలో సాయిసూర్యతేజ మృతదేహాలు దొరికాయి. రాజారాం చరణ్ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. చరణ్ మినహా మిగిలిన వారంతా నరసాపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. అందరూ 20ఏళ్లలోపు యువకులే కావడంతో ఇరు జిల్లాల్లోనూ విషాదచాయలు అలుముకున్నాయి.

# ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు మామను కొట్టి చంపేశాడు!

మొదటిపేజీ తరువాయి
పూతలపట్టు: ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతుండడంతో అడ్డుచెప్పినందుకు ఆగ్రహంతో ఓ వ్యక్తి మామను కొట్టి చంపాడు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేట అగ్రహారంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఓ కాలనీకి చెందిన అశోక్ (35) ఆన్‌లైన్‌లో తరచూ వీడియో గేమ్‌లు ఆడేవాడు. దీంతో మామ సుబ్రహ్మణ్యం (65) మందలించారు. ఆగ్రహానికి గురైన అశోక్.. ఒక్కసారిగా మామపై పిడిగుద్దులతో దాడి చేశాడు. ఆ దెబ్బలకు తాళలేక సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలింపు చేపట్టినట్లు సీఐ తిమ్మయ్య తెలిపారు.

# పదేళ్లు ఏం చేశారు? ఇప్పుడు అభివృద్ధిపై ఏడుపెందుకు.. కమల్ రాజుకు కాంగ్రెస్ సూటి ప్రశ్న!

**•అభివృద్ధిని అడ్డుకోవడమే బీఆర్ఎస్ విధానమా?**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 16,

రోడ్ల పక్కన బడ్డీ కొట్లు పెట్టుకుని, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే పేదల జీవితాలను ఎవరు బజారుపాలు చేశారు?గుర్తులేదా కమలరాజ్ గారు...మధిరను కమిషన్ ల మధిర గా మార్చింది మీరే కదా కమీషన్లు వచ్చే పనులు తప్ప మీరు చేసింది ఏముంది చెప్పుకోదగ్గ ప్రాజెక్టు ఏముంది వచ్చిన డబ్బులు అన్ని దోచుకునే కదా దాచుకుంది జడ్పీ చైర్మన్ కాకముందు ఉన్న మీ ఆస్తులకు ఇప్పుడున్న మీ ఆస్తులు విలువ తెలుపగలరా కమల్ రాజు గారు అభివృద్ధి పేరుతో మిషన్ భగీరథ పైపుల కోసం రోడ్లను తవ్వి చేసిన విధ్వంసం మీరు మర్చిపోయారేమోకానీ ప్రజలు మర్చిపోలేదు అది అభివృద్ధిలో భాగమైతే ఇప్పుడు జరుగుతున్న పనులు కూడా అభివృద్ధిలో భాగమే కదా.... ఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మధిరలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకుడు లింగాల కమల్ రాజు కడుపు మండుతోంది అని పదేళ్ళు అధికారం లో ఉండి మధిర దోచుకుని తిని ,



ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న పనులను చూసి ఓర్వలేక బురదజల్లుతున్నాడు అన్నారు..

**పదేళ్ల మీ పాలన లెక్కలు చెప్పండి ముందు!**

మధిరకు మీరు తెచ్చిన నిధులు ఎన్ని? వేసిన రోడ్డు ఎన్ని కిలోమీటర్లు? కట్టిన డ్రైనేజీ ఉందా? యువతకు ఉపాధి ఇచ్చే ఒక్క ప్రాజెక్టు అయినా ఉందా? సమాధానం లేదు. ఎందుకంటే మీ అజెండా అంతా కమీషన్లు, కుటుంబ పాలన, బినామీ భూముల చుట్టూనే తిరిగింది. మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజల ముందు ఉంచాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేసారు....రోడ్ల విస్తరణ, డ్రైనేజీ, రివర్‌ఫ్రంట్, రిటైనింగ్ వాల్, కొత్త బస్‌స్టాండ్, మినీ స్టేడియం, ఐటీ హబ్ తదితర అభివృద్ధి కార్యక్రమాలతో మధిర రూపురేఖలు మారుతున్నాయని, ఇవన్నీ ప్రజల అవసరాల కోసం చేపడుతున్న పనులేనని స్పష్టం చేసారు .ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో ప్రజలను భయపెట్టడం మానండి కమల్ రాజు గారు. రైతులను, వ్యాపారులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడకండి. ప్రభుత్వం రైతుకు నష్టం లేకుండా, వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా శాస్త్రీయంగా ప్లాన్ చేస్తోంది. మీలాగా ఓట్ల కోసం అబద్ధాలు చెప్పి అభివృద్ధి ని అడ్డుకోవడం మా పని కాదు.రింగ్‌రోడ్డు వస్తే వ్యాపారాలు మూతపడతాయని బోగస్ ప్రచారం చేస్తున్నారు. నిజానికి ట్రాఫిక్ తగ్గి, మధిర హబ్‌గా మారి వ్యాపారాలు రెట్టింపు అవుతాయని మీకు తెలుసు. కానీ ఊరు అభివృద్ధి చెందితే మీ ఉనికి కోల్పోతారు అనే భయం.కమిషన్ల పేరుతో ఆరోపణలు చేయడం సులభం.. ఆధారాలు చూపించడం కష్టం. ఆధారాలు ఉంటే ప్రజల ముందు పెట్టాలి. లేనిపక్షంలో అభివృద్ధి పనులపై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి. స్వయంగా మీ నాయకుడి కూతురే చెప్పింది కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఇంకా కమీషన్ల కోసమే తెలంగాణ ను బిఆర్ఎస్ పార్టీ దోచుకుట్టినది అని వినలేదా మీరు.....మధిర ప్రజలకు తెలుసు---ఎవరు మాటలు చెప్పారు, ఎవరు పనులు చేస్తున్నారు అన్నది. పదేళ్లు అధికారంలో ఉండి మధిరకు చేయలేని అభివృద్ధిని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుంటే దాన్ని స్వాగతించాల్సింది పోయి అడ్డుకోవడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ అసహనానికి నిదర్శనం. అని అన్నారు ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గీత కార్మికుల చైతన్య యాత్రకు ఘన స్వాగతం

**•హామీలు అమలు చేస్తే దండ వేస్తాం.. లేకపోతే దండయాత్ర చేస్తాం:రమణ**

ఎల్కతుర్తి, ఆగస్టు 16 (జనసముద్రం):

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన గీతన్నల చైతన్య బస్సు యాత్రకు ఎల్కతుర్తిలో గీత కార్మికులు ఘన స్వాగతం పలికారు.ఆగస్టు 2న మహబూబాబాద్‌లో ప్రారంభమైన యాత్ర ఆదివారం ఎల్కతుర్తికి చేరుకుంది.సత్యసాయి గార్డెన్ వద్ద మహిళలు బోనాలు, కోలాటాలు, డప్పు చప్పుళ్లతో యాత్రకు ఘన స్వాగతం పలికారు.కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ జంక్షన్‌లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతూ.. గీత కార్మికులు కోరుతున్నవి గొంతెమ్మ కోరికలు కాదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని అన్నారు. గౌడ సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలని, గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచాలని, వృత్తిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.గీత కార్మికులకు సంబంధించిన సుమారు రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని



ప్రభుత్వాన్ని కోరారు.తమకు ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషం లేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు.కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పదేళ్ల క్రితం చేపట్టిన బస్సు యాత్ర ఫలితంగానే ఆగస్టు 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించబోతున్నారని రమణ తెలిపారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది గీత కార్మికుల పోరాట ఫలితమని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయదని, గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సంస్థ అని స్పష్టం చేశారు.అమరుల త్యాగాలను స్మరించుకుంటూ గీత కార్మికులను చైతన్యపరిచేందుకే ఈ యాత్ర చేపట్టామని, ఆగస్టు 18న హైదరాబాద్‌లో యాత్ర ముగుస్తుందని తెలిపారు. "మా హామీలు నెరవేర్చితే దండ వేస్తాం.. లేకపోతే దండయాత్ర చేస్తాం" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. తాటి కేంద్రాలను ఏర్పాటు చేసి, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గీత కార్మికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, జీవో 560ను



తక్షణమే అమలు చేయాలని, తాటి వనాలకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గీత కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది అమరులయ్యారని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చైతన్య యాత్రను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గౌని వెంకన్న, వెంకట మల్లయ్య, గౌని సాంబయ్య, కొండం కరుణాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు దూలం ప్రభాకర్, గౌరవ సలహాదారు గొడిశాల యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీపతి సదానందం, గౌడ సంఘం అధ్యక్షుడు గొడిశాల కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య, కల్లుగీత కార్మిక సంఘం సోషల్ మీడియా కన్వీనర్ జనగాని ప్రవీణ్ గౌడ్, శ్రీపతి బిక్షపతి గౌడ్, గొడిశాల చంద్రమౌళి, గొడిశాల సుమన్ గౌడ్, జనగాని సురేష్ గౌడ్, గొడిశాల అర్జున్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గొడిశాల రాజేష్, వెండి రాజు, సాంబమూర్తి గౌడ్, జిల్లా సభ్యుడు బుర్ర రంజిత్, హసన్‌పర్తి కల్లుగీత కార్మిక మండల అధ్యక్షుడు మోటపోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు అందుకున్న సిద్దెల.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 16.



80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా " వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు 2026 ను ప్రముఖ తెలంగాణ ప్రజా గాయకుడు, బిటిపియస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్ అందుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన ఆనందలహరి నిర్వహించిన జాతీయ సమైక్యత కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతులు మీదుగా సిద్దెల హుస్సేన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సిద్దెల హుస్సేన్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత అవార్డు రావడం చాలా ఆనందదాయకమని, ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంచే విధంగా, బాధ్యతాయుతంగా, ప్రజల్ని చైతన్యవంతం చేసే దిశగా తీర్చిదిద్దాలని, కర్తవ్యాన్ని ఈ అవార్డు తనకు బాధ్యతను గుర్తు చేసిందని సిద్దెల హుసేన్ అన్నారు. అంతేకాకుండా కవులు కళాకారులు దేశం గర్వించే విధంగా, దేశ సమైక్యతను చాటే విధంగా వారి కలాలకు, గళాలకు పదును పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ పెద్దలు జెన్నీ, దైవజ్ఞ శర్మ, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏసీపీ నరేష్ రెడ్డి, వంశి ఎంటర్టైన్మెంట్స్ అధినేత రాజు, ఆనందలహరి ఫౌండర్ మల్లం రమేష్ గారు, ప్రముఖ కమెడియన్లు నాగసాయి,మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో రూపంలో మృత్యువు.. ఆటో ఢీకొని వృద్ధుడి దుర్మరణం

ఎల్కతుర్తి ఆగస్టు 16(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ బస్టాండ్ సమీపంలో సిద్దిపేట--హనుమకొండ ప్రధాన రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ సలీం భాష (65) బిందెలు, బకెట్ల రిపేర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఇందిరానగర్ బస్టాండ్ సమీపంలో నీటి కోసం రోడ్డు దాటుతుండగా, భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కూలీలను తీసుకుని దామెర వైపు వెళ్తున్న ఆటో అతడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సలీం భాష అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్నేహితుడి మరణంతో 30 ఏళ్ల తర్వాత కలిసిన బాల్యమిత్రులు.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 16.

భద్రాది కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం , తాటి గూడెం గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు, కరకగూడెం ఆశ్రమ పాఠశాలలో చదివి ఉద్యోగరీత్యా భద్రాచలం మొబైల్ కోర్ట్ లో న్యాయవాది గా సేవలందిస్తూ చందా హనుమంతరావు అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆయన 1996 బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు సుమారు 30 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకున్నారు. హనుమంతరావు మృతి విషయం తెలుసుకున్న మిత్రులు దశదినకర్మల కార్యక్రమానికి హాజరై ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.చాలా ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో మిత్రుల మధ్య ఆనందం వెల్లివిరిసింది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అయితే తమ ప్రియమైన మిత్రుడు ఇక లేరనే బాధ వారిని కలచివేసింది. స్నేహితుడిని కోల్పోయిన విషాదంలోనూ, ఇన్నేళ్ల తర్వాత అందరూ ఒకచోట



కలవడం ఆనందాన్ని కలిగించింది.దశదినకర్మల కార్యక్రమంలో పాల్గొన్న బాల్యమిత్రులు చందా హనుమంతరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని మిత్రుని భార్యకు భరోసా ఇచ్చారు. బాల్యస్నేహం కాలంతో పాటు దూరమైనా, మనసుల మధ్య అనుబంధం ఎప్పటికీ చెక్కుచెదరదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు తోలెం శ్రీనివాసరావు, సత్యనారాయణ, లక్ష్మణ్, గాంధీ, వసంతరావు, ఉస్మాన్ రావు, కృష్ణ, రాంబాబు, వెంకటరమణ, సాంబశివరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను కటాక్షించువారు ధన్యులు

**•ప్రముఖపాత్రికేయులు :దోసపాటి విజయ్ కుమార్**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 16,

ఆదివారం ఉదయం మధిర పట్టణంలో స్థానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశమిత్ర ) లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టల కేంద్రం హెల్పింగ్ హోమ్ ద్వారా నిరు పేదలకు సహాయం ప్రతి ఆదివారం కొనసాగుతున్న విషయం తెలిసిందే.....
ఇందులో భాగంగా పలువురు దాతలు బట్టల వితరణ చేసినారు. అందులో ప్రముఖ పాత్రికేయులు సాయి బాలాజీ ఫైర్ వర్క్స్ అధినేత దోసపాటి విజయ్ కుమార్ తన ఇంటిలో ఉన్న అదనపు దుస్తులు కొండయ్యకు అందించినారు. అదే విధంగా నిదానపురం నివాసి ఆర్య వైశ్య మిత్రులు కొత్త గుండ్ల నరసింహరావు, ఆర్టీసీ సీనియర్ ఉద్యోగి యూనియన్ నాయకులు ఎమ్ ఆర్ సీ రావు, ఇంకా అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులు రైతు సోదర్లు కొండయ్య ఇంటి వద్దకు చేర్చ గా వాటిని మధిర, ఎర్రుపాలెం గంపలగూడెం, బోనకల్ వీరులపాడు మైలవరం మండలాలు నుండి అనేక మంది పేదవారు, అనారోగ్య బాధితులు వలస కూలీలు (గోత్తి కోయలు వారు )సంచార జీవనం సాగించేవారు నిరుద్యోగ,యువకులు వారికీ కావలిసినవి, కొండయ్య వారికీ అందిస్తున్నారు. కొంతమంది బెడ్ రిటార్డెడ్ పేషెంట్ లుకు కొండయ్య



స్వయంగా వెళ్లి వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేస్తున్నారు.
ఈ సందర్భంగా రిపోర్టర్ దోసపాటి విజయ్ కుమార్ మాట్లాడుతూ కడుపేదలను ఆదరించే వారు భగవంతుని దుష్టిలో ధన్యులుగా మిగులు తారని ఇలాంటి సేవా సహాయం ఎదుటి మనిషికి చూపించి మానవత్వం చాటు కోవాలి అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీరులు పాల్గొన్నారు.

# మణుగూరు - సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ రైలు 3 రోజులు రద్దు.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 16.

మణుగూరు సూపర్‌ఫాస్ట్ రైలును ఆగస్టు 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు రైల్వే అధికారులు రద్దు చేశారు.గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ పరిధిలో 3వ లైన్ పనుల కారణంగా ఆగస్టు 15 నుంచి 19 వరకు పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయన్నారు.రైళ్ల రద్దు, రీ-షెడ్యూల్, ఆలస్యం, దారి మళ్లింపు వంటి మార్పులు ఉంటాయన్నారు.మూడు రోజుల రద్దుతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ సేవలను వినియోగించుకోవాల్సి ఉంటుంది. రద్దు అయ్యే తేదీలపై ప్రయాణికులు టికెట్ బుకింగ్ సమయంలో లేదా రైల్వే అధికారిక సమాచారాన్ని పరిశీలించి ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.
మణుగూరు ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇతర ప్రయాణికులకు ఈ రైలు ఎంతో



ముఖ్యమైనది కావడంతో మూడు రోజుల రద్దు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంది.రైలు సమయాలు, రద్దు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకుని ప్రయాణం చేయాలని రైల్వే అధికారులు సూచించారు.

# విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడల్లో రాణించాలి- డాక్టర్ పసువులేటి శంకర్

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 16:

విద్యార్థులు విద్యతో పాటు ఆసక్తి కలిగిన క్రీడల పట్ల మక్కువ పెంచుకొని రాణించాలని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. సరస్వతి విద్యాపీఠం అనంతపురం సమితి ఆధ్వర్యంలో సమితి స్థాయి ఆటల పోటీలు ముద్దనూరు ఆర్ టి పి పి లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం మొదలయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశనికి అధ్యక్షత వహించిన శంకర్ మాట్లాడుతూ ఒలింపిక్ క్రీడలలో 1928,1932,1936 లో 3 పర్యాయాలు మన దేశానికి బంగారు పతకము తెచ్చిన ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవముగా జరుపుకుంటున్నాము అంటూ ధ్యాన్ చంద్ గొప్పతనాన్ని వివరించారు. అలాగే మన ప్రాంతానికి చెందిన కరణం మల్లేశ్వరి 2000 సంవత్సరములో సిడ్నీ ఒలింపిక్స్ లో కాంశ్య పథకము సాధించారన్నారు. సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులలోని ప్రతిభ వెలుగు చూస్తుందన్నారు. ప్రధాన వక్తగా వచ్చిన శ్రీ సరస్వతి విద్యా పీఠం అనంతపురం సమితి ప్రధాన కార్యదర్శి పడుచూరి



రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్త్వముతో పాటు జట్టు విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు,సమావేశంలో ఒంటెరు శ్రీనివాసులరెడ్డి క్రీడల గురించి వివరించారు. ప్రముఖ వైద్యులు వరుణ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వ లన చేయగా, సైక్షణిక్ ప్రముఖ్ సంజీవయ్య సభ పరిచయం చేయగా పాలగిరి కేశవరెడ్డి వందనం సమారోనా చేశారు.క్రీడా ప్రారంబానికి యనమల లక్ష్మిరెడ్డి అనుమతి ఇవ్వగా భూపేష్ రెడ్డి క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసారు క్రీడాకారులందరితో షణ్ముఖ రితీష్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ పోటీలకు పాత రాయలసీమలోని అన్ని జిల్లాల నుంచి 600 పైబడి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సనాతన ధర్మ పరిరక్షణ, ప్రాచీన ఆలయాల పూర్వవైభవమే లక్ష్యం : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

- ఆత్మకూరులో శ్రీ అలగనాథ స్వామి కళ్యాణ మండపం వైభవంగా ప్రారంభం
- కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో చిన్నారుల్లో నైతిక విలువలు పెంచేందుకు ఆత్మకూరులో ఆశ్రమ పాఠశాల ఏర్పాటుకు కృషి
- విలువలతో కూడిన విద్య, వైదిక ధర్మాలు, ఆగమ శాస్త్ర పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

నెల్లూరు, ఆగస్టు 16, జన సముద్రం జిల్లా ప్రతినిధి.





రాష్ట్రంలో సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణతో పాటు చారిత్రక ఆలయాల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

ఆదివారం ఉదయం ఆత్మకూరులో చారిత్రాత్మక నేపథ్యం గల శ్రీ అలగనాథ స్వామివారి ఆలయంలో రూ.80 లక్షల దేవాదాయ శాఖ నిధులతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని మంత్రి వైభవంగా ప్రారంభించారు.

తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల్లో నిత్య ధూపదీప నైవేద్యాలు కొనసాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆలయాల్లో నిత్య దీపం పెట్టే వారు లేకపోవడం, నైవేద్యాలు సమర్పించేందుకు అవసరమైన వనరులు లేకపోవడం వల్ల అనేక ఆలయాల్లో ఆగమ సంప్రదాయాలు సక్రమంగా కొనసాగడం లేదని పేర్కొన్నారు. ప్రతి ఆలయంలో కనీసం దీపం వెలిగించి, మంత్రోచ్చారణ చేయగలిగిన వ్యక్తి అందుబాటులో ఉంటే ఆలయాలకు తిరిగి పవిత్రత చేకూరుతుందని ప్రభుత్వం భావించిందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలోనే ధూపదీప నైవేద్య పథకంపై ఆలోచన చేశారని తెలిపారు. అర్చకులు, వేద పండితులు లేని ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు, బ్రాహ్మణ కుటుంబాలు లేదా మహిళలు కూడా ఆలయంలో దీపం వెలిగించి పూజలు నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 6,800 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో ఆత్మకూరు నియోజకవర్గంలోని 135 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద సుమారు రూ.1.62 కోట్లను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. శ్రీ అలగనాథ స్వామివారి ఆలయాన్ని కూడా ఈ పథకంలో చేర్చామని తెలిపారు. రాష్ట్రంలో ఆలయాలు లేని ప్రాంతాల్లో కొత్తగా భజన మందిరాలు, ఆలయాలను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 5,000 భజన మందిరాలను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇందుకోసం టీటీడీ నిధులను వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలనీలు, చెంచు గూడేలు, అటవీ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో కనీసం 15 మంది ప్రజలు ఉండి ఆలయం కావాలని కోరితే అక్కడ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. రూ.20 లక్షలు, రూ.30 లక్షలు, రూ.40 లక్షల చొప్పున మూడు కేటగిరీల్లో ఆలయాల నిర్మాణానికి నిధులు అందిస్తున్నామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో కొత్తగా 110 భజన మందిరాలు మంజూరు చేశామని, ఒక్కో ఆలయానికి సుమారు రూ.40 లక్షల చొప్పున మొత్తం రూ.40.20 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. ఆలయం లేని ప్రాంతాల్లో చెట్ల కింద, చిన్న గూళ్లలో స్థానిక ప్రజలు తమకు సాధ్యమైన రీతిలో పూజలు నిర్వహించుకుంటున్న పరిస్థితులను తాను స్వయంగా గమనించానని చెప్పారు. అటువంటి చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మొదటి విడతలో ఆత్మకూరు నియోజకవర్గానికి 77 ఆలయాలను మంజూరు చేశామని, ఒక్కో ఆలయానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.3.85 కోట్లను కేటాయించి మరమ్మతులు, రంగులు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ఆయా ఆలయాల్లో నిత్య పూజలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రాచీన, చారిత్రక ఆలయాల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఆలయాల మూల నిర్మాణాలు దెబ్బతినకుండా పురావస్తు శాఖ నిపుణుల సహకారంతో శాస్త్రీయ పద్ధతుల్లో పునరుద్ధరణ పనులు చేపడతామని చెప్పారు. సోమశిల సోమేశ్వరాలయం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, జిల్లాలోని సంగమేశ్వరాలయాన్ని పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉదయగిరి ప్రాంతంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి కూడా త్వరలోనే కేంద్ర పురావస్తు శాఖ అధికారులను తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. నర్రవాడ వెంకమాంబ పేరంటాలు దేవాలయ పరిసరాలను కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. విలువలతో కూడిన విద్య, సనాతన ధర్మ సంప్రదాయాలు, వైదిక ధర్మాలు, ఆగమ శాస్త్రాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పిల్లల్లో క్రమశిక్షణ, సంస్కారం, నైతిక విలువలను పెంపొందించేందుకు కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో ఆత్మకూరు పరిధిలో ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం నియోజకవర్గంలో అనువైన ప్రాంతంలో ఐదు ఎకరాల భూమిని సేకరించి మఠం నిర్మాణానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆదిశంకరాచార్యులు స్థాపించిన శృంగేరి పీఠంతో పాటు కంచి కామకోటి పీఠం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పీఠాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ద్వారా వైదిక సూత్రాలు, నైతిక విలువలు, సంస్కారవంతమైన జీవన విధానాన్ని బోధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీ అలగనాథ స్వామివారి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.80 లక్షల దేవాదాయ శాఖ నిధులు ఖర్చు చేసి పూర్తి చేశామని మంత్రి తెలిపారు. ప్రతి నెల శ్రవణ నక్షత్రం రోజున స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించుకునేందుకు భక్తులకు ఈ మండపం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. స్థానిక పేద, మధ్యతరగతి ప్రజలు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కూడా ఈ కళ్యాణ మండపం ఉపయోగపడుతుందని తెలిపారు. క్రీస్తుశకం 1247లో తెలుగు చోళ రాజులచే నిర్మించబడిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలగనాథ స్వామివారి ఆలయం ఆత్మకూరు ప్రాంత ఆధ్యాత్మిక, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి తెలిపారు. కాలక్రమేణా శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని గ్రామ ప్రజలు, దాతలు, భక్తుల సహకారంతో పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన కమిటీ సభ్యులు, దాతలు, భక్తులకు మంత్రి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, అవి మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికత, విద్యా విజ్ఞానాలకు కేంద్రాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలో ఆధ్యాత్మిక అభివృద్ధికి మరింత ఊతమిస్తూ, సనాతన ధర్మాన్ని, వైదిక సంప్రదాయాలను, ఆలయ సంస్కృతిని రాబోయే తరాలకు సురక్షితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసే అవకాశం లభించిందని, ముఖ్యమంత్రి తరువాత రెండవ స్థానంలో పనిచేసే అవకాశం తనకు దక్కిందని గుర్తుచేసుకున్న మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్లే తాను ఆ స్థాయికి చేరుకున్నానని, ప్రజల ఆదరణను జీవితాంతం మర్చిపోలేనని అన్నారు. మళ్ళీ ప్రజల ఆశీస్సులతో దేవదాయ శాఖ మంత్రిగా వున్నానని, అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అడ్డూరి అనిల్ మాదిగకు ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్ష బాధ్యతలు

- ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ ఉద్యమ బలోపేతమే లక్ష్యం

ఎల్కతుర్తి, ఆగస్టు 16(జనసముద్రం)





హనుమకొండ జిల్లా

ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నూతన మండల కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేయడంతో పాటు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు. మాజీ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ నిర్మాణ సదస్సుకు జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్యఅతిథిగా, జిల్లా కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ సదస్సుకు నూతన మండల కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తీసుకునే ఉద్యమ నిర్ణయాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం నిర్వహించిన మండల కమిటీ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా అడ్డూరి అనిల్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా కొయ్యడ రాజేందర్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మండల కమిటీఅధికార ప్రతినిధి: జూపాక మధుకర్ మాదిగ ప్రధాన కార్యదర్శులు: చదిరం రాకేష్ మాదిగ, ఎల్తూరి వినయ్ మాదిగఉపాధ్యక్షులు: ఆరేపల్లి శ్రీనివాస్ మాదిగ, బొంకూరి కార్తీక్ మాదిగ, ఆరేపల్లి రమేష్ మాదిగకోశాధికారి: సందెల చందు మాదిగకార్యదర్శులు: చిలుముల వినోద్ మాదిగ, మేకల రాజ్‌కుమార్ మాదిగ, కట్కూరి శివకుమార్ మాదిగ, మాటూరి కార్తీక్ మాదిగ సహాయక కార్యదర్శులు: గొర్రె చరణ్ మాదిగ, మారుపాక తరుణ్ మాదిగ, సంద్ర పవన్ మాదిగ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు, ఉద్యమ శ్రేణులు, కుటుంబ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి బీరప్ప గుడి దగ్గర జెండా ఆవిష్కరణ..



కీసర మండల్, మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

జై కురుమ జై జై కురుమ కుల బాంధవులకు క్షణార్తి ఈరోజు గొర్రె కాపరుల సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం రాంపల్లి బీరప్ప గుడి దగ్గర జెండా ఎగరవేసారు. కుల బంధువుల సమక్షంలో మహిళలు యువకులు, పెద్దలు అందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కుల పెద్దలందరికీ గొర్రె కాపరుల సంఘం తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన రాంపల్లి గొర్రె కాపరుల సంగం అధ్యక్షులు చీర గోపాల్.

## మధిరలో జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ ప్రెస్ మీట్ హైలెట్స్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 16,



మధిర నియోజక వర్గంలో అభివృద్ధి పేరుతో విద్యాంసం జరుగుతుంది గతంలో మధిర అంటే గొప్ప పేరు ఉందిఇప్పుడు మధిరంటే కమిషన్ల మధిర అంటున్నారు మధిర నియోజకవర్గంలో నాయకుడికి డబ్బులు వచ్చే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రోడ్ల వెడల్పు పేరుతో అడ్డగోలుగా ధ్వంసం చేస్తున్నారు సామాన్యుల ఆస్తులను మాత్రం పడగొడుతున్నారు. రోడ్డుకు దగ్గరగా ఉన్న కాంగ్రెస్ ఆఫీసును ఎందుకు తొలగించలేదు మధిరలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం పంట పొలాలను 260 ఎకరాలను రైతులను భయపెట్టి తీసుకునేందుకు 193 కోట్లు కేటాయించారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు కనుక అయితే మధిరలో వ్యాపార వాణిజ్య సంస్థలు పూర్తిగా మూతపడతాయి. రింగ్ రోడ్డు పేరుతో రైతుల భూములను అతి తక్కువ ధరలకు తీసుకుంటే బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తాం ఔటర్ రింగ్ రోడ్డు ఎందుకోసమో డిప్యూటీ సీఎం సీఎం సమాధానం చెప్పాలి ని జంగా మీకు అభివృద్ధి చేయాలని తపన ఉంటే సిరిపురం నుండి మధిర వరకు దెందుకూరు నుండి మధిర వరకు రాయపట్నం నుండి మధిర వరకు డివైడర్లు పెట్టి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి ఈ అభివృద్ధి మధిర కోసమా నీ కమిషన్ల కోసమా చెప్పాలి రాష్ట్ర చరిత్రలో ఒక మంత్రి భార్యపై రాష్ట్ర గవర్నర్కు ఫిర్యాదు చేసిన చరిత్ర ఇంతవరకు లేదు ఇప్పటికే కమీషన్లు తీసుకుని పనులు చేస్తున్నారని డిప్యూటీ సీఎం కుటుంబంపై రాష్ట్ర నలుమూలల నుండి ఆరోపణలు చేస్తున్నారు బిఆర్ఎస్ పాలనలోనే మధిర అభివృద్ధి మేము చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడానికి సిగ్గుండాలి.

## మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ

### చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం ఆగష్టు 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్





మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలను పురస్కరించుకుని ఈరోజు రెండవ రోజు నరసాపురం మిస్సమ్మ ఆసుపత్రిలో మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందస్తుగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు పురస్కరించుకుని ఆయన అభిమానులు తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచ వ్యాప్తంగా వారం రోజులు పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మిస్సమ్మ ఆసుపత్రిలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరావు పోలిశెట్టి శ్రీనివాస్ మైల వసంతరావు వలవల నాని అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సాంబ, చెన్నంశెట్టి నాగు, దివి సత్యన్, తెలగంశెట్టి సూర్యనారాయణ, గుగ్గిలపు శివరామకృష్ణ, మేడిది ప్రభాకర్, పులపర్తి సుబ్బారావు, గన్నాబత్తుల కుమార్, కర్నేని లక్ష్మీనారాయణ, యాతం మహేష్, నల్లి ప్రసాద్, ఎలుబండి సాయి, విస్సా బుజ్జి, జడ్డు సత్తిబాబు, మాట్లా సూర్య, వల్లభరెడ్డి రామకోటి, అడబాల నానినందన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ బావ నకు అవార్డు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 16:




80 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరచిన ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పియుగంధర్ చేతులమీదుగా అవార్డు తీసుకున్న ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ భావన కు,ఉత్తమ సేవలు అందించినందుకు పెన్నపేరూరు సిహెచ్ఓ శివలీల కు , స్టాఫ్ నర్స్ శ్రావణి కిఒంటిమిట్ట ఆశా కార్యకర్త వెంకట లక్ష్మి కి ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున శుభాభినందనలు తెలియజేస్తున్నాము.

## జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఆత్మహత్య చేసుకోవాలని మాత్రలు మింగిన వ్యక్తిని కాపాడి అందరి ప్రశంసలు అందుకున్నాడు..

జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:-ఆగస్టు 16

వివరాల్లోకి వెళితే భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలతో మానసికంగా విరక్తి చెందిన వ్యక్తి మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు..

అది గమనించిన ఆయన భార్య అతనిని తీసుకొని ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా ఆయన నడుపుతున్న వాహనం అదుపుతప్పినట్లు తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పరిస్థితిని తెలుసుకొని అతనిని ఇలా ప్రవర్తించడం సరికాదని మందలించి ఆసుపత్రికి పంపించి అతని ప్రాణాలు కాపాడినాడు..

ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ చేసిన పనికి జగిత్యాల ప్రజలు హాట్సాఫ్ పోలీస్ అంటున్నారు

# సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలు, సేవలు స్ఫూర్తిదాయకం

- ●స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా చిరస్మరణీయ సేవలు: జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్

**నెల్లూరు, ఆగస్టు 16: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ ప్రజా నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్టేట్ ఫెస్టివల్‌గా నెల్లూరు కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, ప్రజా నాయకుడిగా సర్దార్ గౌతు లచ్చన్న అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు సాగిన ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొని, ఎన్నో ఆటంకాలు, ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు.

స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు చూపిన ధైర్యం, త్యాగ స్ఫూర్తికి గౌతు లచ్చన్న కూడా ప్రతీకగా నిలిచారని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటంతో పాటు, సామాజిక అసమానతలను తొలగించడం, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప ప్రజా నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు.

ప్రజాసేవలో నిజాయితీ, నిబద్ధత, ధైర్యం, అంకితభావానికి గౌతు లచ్చన్న జీవితం ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆయన సేవలు నేటి తరానికి కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని స్టేట్ ఫెస్టివల్‌గా నిర్వహించాలని ఆదేశించడం ఆయన చేసిన సేవలకు దక్కిన గౌరవానికి నిదర్శనమని తెలిపారు. ఆయన ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని సర్దార్ గౌతు లచ్చన్నకు ఘనంగా నివాళులర్పించారు.

# ఆటో రూపంలో మృత్యువు.. ఆటో ఢీకొని వృద్ధుడి దుర్మరణం



**ఎల్కతుర్తి ఆగస్టు 16(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ బస్టాండ్ సమీపంలో సిద్దిపేట--హనుమకొండ ప్రధాన రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ సలీం భాష (65) బిందెలు, బకెట్ల రిపేర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఇందిరానగర్ బస్టాండ్ సమీపంలో నీటి కోసం రోడ్డు దాటుతుండగా, భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కూలీలను తీసుకుని దామెర వైపు వెళ్తున్న ఆటో అతడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సలీం భాష అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి ఆర్ జి ఎస్ ) నిర్వహణ

- ●మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం
- ●జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, ఆగస్టు 16: జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి ఆర్ జి ఎస్ )ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం గవర్నమెంట్ ఇన్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం "సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్"ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల పరిష్కారంపై వారి అభిప్రాయాలను నేరుగా సేకరించి, పరిష్కార నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ను ఫిర్యాదుదారులు స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు.

కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణతో పాటు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందడంతో పాటు, సమస్య పరిష్కారమైన అనంతరం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను నమోదు చేసి ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# చవితి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ.. మరియు స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ





**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా ఆగస్టు:- 16**

బానువాసరే శ్రావణ మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం

**సూర్య భగవానుని విశిష్టత :**

ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం

ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

తదియ

పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు

యిట్టి కార్యక్రమములో

ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, కోశాధికారి గోపి-స్వాతి,భారతాల రాజసాగర్,పెద్ది శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, వేముల హరికృష్ణ-రూప,రుచిత, ఆనంది,శుభాష్, ఎలిమేలసత్యనారాయణ,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మున్సిపాలిటీకి నిధులు మంజూరు

- ●బుచ్చి మున్సిపాలిటీకి 45 కోట్లు త్వరలో నిధులు మంజూరు చేస్తాం
- ●చెత్త పై పన్నువేసిన చెత్త ప్రభుత్వం వైసిపి
- ●బుచ్చి మున్సిపల్ ప్రారంభోత్సవంలో మంత్రి



నారాయణ.

**దిశ కోవూరు. ఆగస్టు 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

త్వరలో రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. నాలుగు కోట్లతో నిర్మించిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్యాలయాన్ని వేమిరెడ్డి దంపతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎక్కడ కలిసినా నిధులు అడుగుతారన్న భయంతో తప్పించుకుంటున్నానని నారాయణ హాస్యాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు ఎన్నిసార్లు పిలిచినా పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాలేదని త్వరలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీకి 45 కోట్లు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు దీనికి వేమిరెడ్డి దంపతులిద్దరూ నారాయణ కు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి అభివృద్ధి శూన్యం అంత విద్వాంశమేనని చెత్తకు సైతం పన్నువేసిన చెత్త ప్రభుత్వం వైసీపీ అని విమర్శించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి నారాయణ వ్యాపార సైతం పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. ఇటీవల 7000 సైకిలు పంపిణీ చేసి గిన్నిస్ బుక్ రికార్డు ఎక్కిన ఘనత మంత్రి నారాయణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాకు ఏ పదవులు అవసరం లేదు

- ● జగన్ ను సీఎం చేసే వరకు పోరాటం
- ● వైసిపి కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున

**నెల్లూరు, ఆగస్టు 16, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**




పార్టీ పదవులపై నాకు ఎలాంటి ఆశ లేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా జగన్మోహన్రెడ్డిని తిరిగి సీఎం చేసే వరకు పోరాటం కొనసాగిస్తానని నెల్లూరు కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్, వైసిపి యువజన విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున పేర్కొన్నారు. ఆయన నగరంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసిపి కార్యకర్తలపై దాడులు పెరిగిన తాము ధైర్యంగా ఎదుర్కొన్నామని తెలిపారు. తమ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ తమకు పోరాటమే నేర్పారని అన్నారు. తాను అడక్కుండానే పార్టీ పదవులు ఇచ్చారని, మళ్లీ తొలగించారని అన్నారు. పదవుల కోసం తాను ఎప్పుడు వెంపర్లాడడం లేదని పేర్కొన్నారు. వైసిపి బలోపేతమే తన లక్ష్యమని ఊటుకూరు నాగార్జున

# చిన్న వెంకన్న సేవలో డాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ డాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ఆదివారం దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్న అనంతరం స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు శేషవస్త్రం, స్వామివారి ప్రసాదాలను అందజేసి సత్కరించారు.దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు, ఆలయ సిబ్బందితో కలిసి ఫోటోలు దిగారు. చిన్న తిరుపతిగా పేరుగాంచిన ద్వారకాతిరుమలలో స్వామివారి దర్శనం చాలా బాగుందని శేఖర్ మాస్టర్ ఆనందం వ్యక్తం చేశారు.



చిన్న వెంకన్న ఆలయంలో అభిమానులతో ఫోటో దిగుతున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్.

# ఐతంపూడి కాలువలోకి దూసుకెళ్లిన కారు..

## నలుగురు యువకులు గల్లంతు

**ఇరగవరం ఆగష్టు 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐతంపూడి లాకుల వద్ద ఆదివారం తెల్లవారుజామున విషాద ఘటన చోటుచేసుకుంది. పెరవలిలో పెళ్లికి వెళ్లి ఓగిడి మీదుగా తిరిగి వస్తున్న కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు యువకులు గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో పోతుల లక్ష్మీ బాను (18), రాజారామ్ (17), నాగిరెడ్డి దుస్వంత్ (18), నాగాబత్తుల సాయి సూర్య (19) ఉన్నారు. కారులో ఉన్న మట్టా సంతోష్‌కు ఈత రావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు.

సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. భారీ వర్షం కారణంగా రోడ్డు సరిగా కనిపించకపోవడంతో కారు అదుపుతప్పి కాలువలో పడిపోయింది. కారు విండోలు తెరుచుకోవడంతో బయటకు వచ్చేందుకు ప్రయత్నించామని, తాను కారు పైకి ఎక్కి కేకలు వేయడంతో స్థానికులు గుర్తించి రక్షించేందుకు ప్రయత్నించారని తెలిపారు. కారు కొంతదూరం కొట్టుకుపోయిన అనంతరం ఓ కొమ్మ పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నానని చెప్పారు.మిగిలిన నలుగురు కాలువ ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు సంతోష్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తనుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 6 లక్షల విరాళం.

## గో సంరక్షణ పథకానికి లక్ష విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ద్వారా 7,00,000 రూపాయలు సమకూరింది. ఆదివారం ఏలూరు జిల్లా యలమంచిలి వాస్తవ్యులు డివి శాస్త్రి దంపతులు రూ.1,00,000/-, మరియు గో సంరక్షణ పథకానికి రూ.1,00,000/- విరాళాన్ని మరొక భక్తుడు ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం మందలపర్రు వాస్తవ్యులు పి రామకృష్ణంరాజు దంపతులు 5,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ జి సుబ్రహ్మణ్యం దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ , గోసంరక్షణ బాండు పత్రాన్ని అందజేశారు.

# బడి తెలియని బాల ల ప్రత్యక్ష దైవ స్వరూపం చైర్మన్ పాణ్యం. సుబ్రహ్మణ్యం స్వామి

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 16**

రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 హెచ్ డబ్ల్యు హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బలోపేతం చేయాలన్న గొప్ప సంకల్పం సహాయం చేయడం అలవాటుగా మార్చుకున్న చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి అటవీ ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్న ఎస్టి యానాదుల కులములకు చెందిన బాల బాలికలను గుర్తించి వారి సంరక్షకులను తల్లిదండ్రులను విచారించి పిల్లలను బడికి పంపించండి చదివిస్తా అని కోరగా తిరస్కరించిన చెంచు కులమునకు చెందిన పెద్దలు వారిని తిరస్కరణకు గల వివరణ తెలపండి అని అడగగా

మా పిల్లలు మేకలను మేపుతారు మేము పనులను చేసుకుంటాము మాకు జీవనం కూలి పని పిల్లలు మేకలు మేపడం అని తెలపారు పిల్లలను పాఠశాలకు పంపిస్తే వారు పెద్దవారయ్యాక జీవనం బాగుంటుంది మీలాగా అటవీ ప్రాంతాలలో జీవనం లేకుండా మంచిగా ఉద్యోగాలు పొంది మంచి పట్టణంలో వారి జీవనం కొనసాగుతుంది మీకు పిల్లలు మేకలు మేపితే మీకు వచ్చే ఆదాయం ఎంత అని అడగగా మాకు రెండు మేకలు ఉన్నాయి వాటిని మేపితే ఒక సంవత్సరమునకు మాకు 5000 నుండి పదివేలు వరకు మేకలలో మా జీవనానికి ఆదాయం వస్తుంది అని తెలుపుగా ప్రభుత్వం వారికి తల్లికి వందనం డబ్బులు వస్తాయి అని తెలుపగా మా పిల్లలకు ఆధార్ లు లేవు మాకు ఆధార్ కార్డులు లేవు బియ్యం కార్డులు లేవు అని తెలపగా ప్రభుత్వమే ముందుండి మీకు ఆధార్ చేపిస్తుంది మీకు తల్లికి వందనం డబ్బులు వస్తుంది అలా మీకు తల్లికి వందనం రాని ఎడల మీకు మేకల పైన





వచ్చే ఆదాయం ఎంతో అంత మొత్తాన్ని పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపిస్తే ప్రతి నెల ఒక్కొక్కరికి 500 నగదు బహుమతి అందిస్తానని తెలిపి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందిస్తూ వారి పిల్లలకు ప్రతినెలా 500 నగదు బహుమతిని తల్లికి వందనం అందని ప్రతి విద్యార్థికి అందిస్తూ ఇంకా పిల్లలు ఎక్కువమంది బడిబాట పట్టాలని స్వతంత్ర దినోత్సవం రోజున మండల విద్యాశాఖ అధికారుల సమక్షంలో ప్రధాన ఉపాధ్యాయుల సమక్షంలో గ్రామస్తుల సమక్షంలో స్వతంత్ర దినోత్సవం జెండా ఎగురువేసిన అనంతరం తల్లికి వందనం వందనం అందని ప్రతి విద్యార్థికి 500 జీవన మార్గానికి వెలుగు చూపే విధంగా జీవనజ్యోతి నగదు బహుమతిని చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి విద్యార్థులకు అందించారు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి వారి చెమట ఊడ్చి సంపాదించిన మొత్తాన్ని బడిబాట తెలియని పిల్లలకు అందిస్తూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించడమే గాక వారికి ఎన్నో రకాల విద్యాసామాగ్రిని అందిస్తూ వారికి నగదు బహుమతులు అందజేస్తూ మానవత్వం మనందరిదీ మానవసేవే మాధవ సేవ అన్నం పరబ్రహ్మ స్వరూపం అను నినాదాలు పైన వారు ఎన్.జి.ఓ,జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం రిజిస్టర్ నెంబర్165/11, స్థాపించి ఎంతోమంది ఆకలి తీరుస్తూ సమాజ సేవే వారి అలవాటుగా సహాయం చేయడమే వారి అలవాటుగా వారిని పగ తో చూసే వారిని కూడా వారిని చూసి ఈర్ష పడే వారిని సైతం ప్రేమ అభిమానం ఆప్యాయతతో పలకరించడం వారు అలవాటుగా మార్చుకున్న గొప్ప సంకల్పం అని అక్కడ గుర్తిస్తున్న మేధావులు విద్యావంతులు పెద్దలు పిల్లలు చుట్టుప్రక్కల గ్రామాల వారు ఏ నోట విన్న వారు చేస్తున్న సేవలను జపించే విధంగా జపం చేస్తుండే విధంగా వారు అందిస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో టీవీ ఛానల్ లోనూ ఎన్నో పత్రికలలోనూ ప్రసారం అవడం గుర్తిస్తున్న ప్రపంచ దేశాల వారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం స్థాపించిన చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి పేద విద్యార్థుల ప్రత్యక్ష దైవ స్వరూపమని ఎంతోమంది ఆకలి తీరుస్తున్న అన్నదాన ప్రభువై ప్రపంచ దేశాలలోనే ఒక ప్రత్యేక గుర్తింపుగా వెలుగుతున్నారని ప్రతి ఒక్కరు సేవా అలవాటుగా మార్చుకోవాలని ఎంతోమంది మేధావులు ప్రత్యేకంగా తెలుపుతున్నారు

# బలిజ భవన్ కల్యాణ మండపం ప్రారంబించిన మంత్రి నారాయణ

**నెల్లూరు:ఆగస్ట్ 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు సిటీ నియోజకవర్గం 15వ డివిజన్ బాలాజీనగర్‌లో బలిజ, కాపు, తెలగ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బలిజ భవన్ కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం, లతో కలిసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు.సంఘ నాయకులు, సభ్యులు,కాపు నేతలు మంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. బలిజ భవన్ కల్యాణ మండపం ప్రారంభోత్సవానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవన నిర్మాణానికి కృషి చేసిన సంఘ పెద్దలు, దాతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ భవనం వెనుక దశాబ్దాల చరిత్ర ఉందని గుర్తుచేశారు.1979లో స్వర్గీయ ఎన్.జి.కె. మూర్తి, పసుపులేటి రామ్మూర్తి, నక్క బాలకోటయ్య, జి.ఎల్. నరసింహారావు, ముత్యాల చంద్రమోహన్, పగడాల ప్రభాకర్‌రావు, సిద్ధంశెట్టి రాధాకృష్ణయ్య, పట్నం ఈశ్వరరావు తదితర పెద్దలు భవనం కోసం స్థలాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. 2022లో నూతన కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డీవీఎస్ గిరి బలిజ భవన్ నిర్మాణ సంకల్పంతో ముందుకు సాగారని, 2023 సెప్టెంబర్ 10న శంకుస్థాపన జరిగిందని చెప్పారు.భవన నిర్మాణానికి తన వంతుగా రూ.55 లక్షలు, చదలవాడ కృష్ణమూర్తి రూ.33 లక్షలు, డీవీఎస్ గిరి రూ.18 లక్షలు అందించడంతో పాటు పలువురు కాపు నేతలు, దాతలు సహకరించారని మంత్రి తెలిపారు. కాపు భవన్ నిర్మాణానికి కూడా తాను రూ.2 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు.బలిజ భవన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మంత్రి నారాయణ అభినందించారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు 'బలిజ భవన్ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

'అమృత కలశం' ద్వారా ప్రతి నెలా నిరుపేద, ఆసరా లేని కుటుంబాలకు 25 కిలోల బియ్యర్, నిత్యావసర సరుకులు





అందిస్తున్నారని, ఇప్పటివరకు సుమారు రూ.5 లక్షలతో 250 కుటుంబాలకు సేవలు అందించడం గొప్ప విషయమన్నారు.

విద్యలో వెనుకబడటం వల్లే బలిజ యువత అనేక అవకాశాలను కోల్పోతున్నారని మంత్రి పేర్కొన్నారు. పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకుండా ఇప్పటివరకు సుమారు రూ.3 లక్షలతో 100 కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమన్నారు.మహిళలకు 90 రోజుల పాటు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి, ఒక్కొక్కరికి రూ.10 వేల విలువైన ఉషా కుట్టు మిషన్‌ను ఉచితంగా అందించడం మంచి కార్యక్రమమని ప్రశంసించారు. ఇప్పటివరకు సుమారు 35 కుటుంబాలకు కుట్టు మిషన్లు అందించారని తెలిపారు.

కాపు యువత విద్య, ఉద్యోగం, వ్యాపారం, పారిశ్రామిక రంగాల్లో ముందుకు వెళ్లేలా సంఘాలు మరింత ప్రోత్సాహం అందించాలని మంత్రి సూచించారు. తాజాగా ప్రారంభమైన బలిజ భవన్ రాబోయే తరాలకు ఉపయోగపడే సామాజిక, సాంస్కృతిక, సేవా కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. బలిజ భవన్ అభివృద్ధికి, బలిజ కుటుంబాల సంక్షేమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, అందుకు మంత్రి నారాయణ నిలువెత్తు నిదర్శనమన్నారు. విలువలతో కూడిన రాజకీయాలతో పాటు మంచి పేరు సంపాదించుకున్న నారాయణ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అత్యంత నమ్మకమైన వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు.కాపులను ఎదగనీయకుండా కొంతమంది అడ్డుకున్నారని, అలాంటి వారి వెనుక కాపులు నిలవడంబాధాకరమన్నారు.

వంగవీటి రంగా తర్వాత ఆ స్థాయి చరిష్మా పవన్ కల్యాణ్‌కు వచ్చిందని, ఆయన చరిష్మాను తగ్గించేందుకు వైఎస్సార్‌సీపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి మాట్లాడుతూ తాను నెల్లూరులోనే చదువుకున్నానని, తన కుమారుడు కూడా నెల్లూరులో ఇంజనీరింగ్ చదివారని తెలిపారు. స్నేహితులతో విహారయాత్రకు వెళ్లిన సమయంలో తన కుమారుడు ప్రమాదవశాత్తు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని, నెల్లూరుకు రావాలంటే ఆ బాధ గుర్తుకు వస్తుందని భావోద్వేగానికి గురయ్యారు.బలిజ భవన్‌ను అద్భుతంగా నిర్మించారని, భవన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని చెప్పారు. మంత్రి నారాయణ నిబద్ధత, నిజాయితీ కలిగిన నేత అని, కాపులంతా ఆయనకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని,రాష్ట్రంలోని కాపు సమాజానికి ఆయన అండగా నిలవాలని కోరారు. తాను చేసిన సహాయాన్ని కూడా చెప్పుకోవడానికి ఇష్టపడని గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని ప్రశంసించారు.

కార్యక్రమంలో కాపు నేతలు ఆరేటి ప్రకాశ్, చలమయ్య నాయుడు, సుధాకర్, డీవీఎస్ గిరి, పసుపులేటి రామ్మూర్తి, చాట్ల నరసింహారావు, డాక్టర్ పోకల రవి, కొట్టే రామ్మూర్తి, మహేష్, కొట్టే సాయి, బలిజ భవన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# :అధిక శబ్దాలు చేసే వాహనాల సమాచారం ఇవ్వండి.. ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.16.**

ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు మొబైల్ నంబర్:- 94407 96425

గుడివాడ: పట్టణంలో బుల్లెట్ తదితర వాహనాలతో ఉద్దేశపూర్వకంగా అధిక శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వాహనదారులపై చర్యలు తీసుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు సిద్ధమయ్యారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల వద్ద, సాయంత్రం సమయంలో విద్యార్థులు సమూహాలుగా ఉండే ప్రాంతాల్లో కొందరు వాహనదారులు అధిక శబ్దాలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, సాధారణ ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పెద్ద శబ్దాలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం, వాహనాలతో హంగామా చేయడం వంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం



చేశారు.

అధిక శబ్దాలు చేస్తూ తిరిగే వాహనాలను ప్రజలు గుర్తించి, వాహనం నంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించేలా ఫొటో లేదా వీడియో తీసి ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజుకు పంపాలని కోరారు. ఇలాంటి వాహనాల సమాచారం కోసం o91 94407 96425 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

వాహనాల్లో మార్పులు చేసి ఉద్దేశపూర్వకంగా అధిక శబ్దాలు చేయడం, విద్యార్థులు సమూహాలుగా ఉండే ప్రాంతాల్లో హంగామా చేయడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడే వారిని గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసులకు ఫొటోలు, వీడియోలు లేదా సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతగా స్పందించి అధిక శబ్దాలు చేసే వాహనాల సమాచారాన్ని ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## నూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో లెవరోక్సిన్ క్యాంపస్ ఇంటర్వ్యూ



**ఐదుగురు విద్యార్థులు ఎంపిక---వార్షిక వేతనం రూ.6 లక్షలు**

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 16**

న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, అలుగురాజుపల్లి , మాచర్లలో ఆదివారం లెవరోక్సిన్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలో కళాశాలలోని ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ దశల్లో నిర్వహించిన ఎంపిక ప్రక్రియ అనంతరం ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.6 లక్షలు గా నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ ఎ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాస్ రెడ్డి ,చక్రధర్ రెడ్డి , నాగార్జున రెడ్డి , ప్రిన్సిపాల్ నరసింహారావు , ట్రైనింగ్ ఎ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాజారెడ్డి , ఏ ఓ ఖాసిం , కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి రామ్మోహన్ రెడ్డి , కళాశాల టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది అభినందించారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది. ఎంపికైన విద్యార్థులకు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఆగష్టు 16;**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురంతండా లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ ఆవిష్కరించారు. అనంతరం మల్లయ్య నాయక్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, జాతీయ జెండాను ను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## దాతృత్వం చాటుకున్న నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,దుర్గి మండలం, ఆగష్టు 16;**

దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో గల జడ్పీ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి, రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నోట్ బుక్స్ అందజేసి తో దాదృత్వం చాటుకున్నారు. ఇక ముందు కూడా పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైనవి కూడా ఇస్తానని శివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, కామినేని చిన్న సైదయ్య పాల్గొన్నారు.



## బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 16;**

మండల కేంద్రమైన కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో కారంపూడి ఎంపీపీ కనకదుర్గ శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ గోళ్ళ సురేష్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు చప్పిడి రాము,టీడీపీ పట్టణ పార్టీ ప్రెసిడెంట్ బొమ్మిన శేషగిరి టీడీపీ సీనియర్ నాయకులు తండా మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ మరియు హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తజన కోలాహలం...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 16.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తండోపతండాలుగా దర్శించుకునేసరికి ఆ దేవస్థాన ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటి కనీస వసతుల్ని నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు ఏర్పాటు చేశారు.

## గుడివాడలో అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.16.**

స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుడివాడ బస్టాండ్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గుడ్లవల్లేరు మండలం కౌతవరానికి చెందిన మత్తి రాజేశ్ ను గుడివాడ ఎక్సైజ్ సీఐ వెంకటరమణ అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. 'డ్రై డే' నిబంధనలను ఉల్లంఘించి అక్రమ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## భాస్కరరావుకు ఉత్తమ జిల్లా స్థాయి పురస్కారం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.16.**

మండలంలోని చంద్రాల వీఆర్వో సనకా భాస్కరరావు కు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ స్థాయి అవార్డును రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా భాస్కరరావును తహసీల్దార్ బి.లోకరాజు తదితర వీఆర్వోలు అభినందించారు.



## వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరునికి ఊంజల్ సేవ...





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.16.**

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ ఊంజల్ సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

## ఈనెల 21న కోదండ రామాలయ పునః నిర్మాణ శంకుస్థాపన

### ఆలయ పునః నిర్మాణ నమూన పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం ఆగష్టు 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

భీమవరం మండలం చిన అమిరం గ్రామం కొత్తపేటలోని శ్రీ కోదండ రామాలయ పునః నిర్మాణానికి ఈనెల 21న ఉదయం 3.56 నిమిషాలకు శంకుస్థాపన చేస్తున్నట్లు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఆలయ పునః నిర్మాణ నమూన పోస్టర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి శ్రీవాణి ట్రస్టు నిధులు వినియోగిస్తుందని, దీనిలో భాగంగా చిన అమిరం గ్రామంలోని కొత్తపేట శ్రీరామాలయం పునః నిర్మాణానికి రూ 10 లక్షలు టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవాణి ట్రస్ట్ నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి భక్తులందరూ తరలి రావాలన్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.



## సామాజిక సేవకు గుర్తింపు

- ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ చైర్మన్
- నాగిడి రాంబాబుకు ఘన సత్కారం

**భీమవరం ఆగష్టు 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త, ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు అందిస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా ఘన సత్కారం లభించింది.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా నాగిడి రాంబాబుకు మెమొంటో, ప్రశంసా పత్రం అందజేశారు. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలుస్తూ, ఆరోగ్య, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న నాగిడి రాంబాబు సేవలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ఆయనకు లభించిన ఈ గుర్తింపు పట్ల ముత్యాలపల్లి గ్రామస్థులు, స్నేహితులు, సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రతిభ కలిగిన వారిని ఒక్కరినైనా చదివించాలి

- ప్రతిభను ప్రోత్సహించడం సామాజిక బాధ్యత
- పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రతిభ పురస్కారాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం ఆగష్టు 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించి ఒక్కరినైనా చదివించడానికి అందరూ ముందుకు రావాలని, అప్పుడే ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని, ప్రతిభను ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం తుందుర్రు జెడ్పీ హైస్కూల్లో 2025-26 విద్య సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. మాజీ సర్పంచ్ ఆరేటి వెంకటేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు తుందుర్రు గ్రామ మాజీ సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీర స్వామి నాయుడు ( పెద్దబ్బు), వారి కుటుంబ సభ్యులు పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు దూసనపూడి మౌనిక శ్రీసాయి (550) రూ 10 వేలు, మామిడిశెట్టి హేమశ్రీ ( 546) రూ 6 వేలు, కోయ విజయలక్ష్మి (541) రూ 4 వేలు చొప్పున ఎమ్మెల్యే అంజిబాబు ప్రతిభ పురస్కారాలను అందించారు. ప్రతిభావంతులను ప్రోత్సహించి ఇటువంటి ప్రతిభ పురస్కారాలను అందించడం గొప్ప విశేషమని దాతలను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. కార్యక్రమంలో ఆరేటి వెంకట సత్య వీర స్వామి నాయుడు ( పెద్దబ్బు), ఆరేటి కాశీ, ఆరేటి సత్యనారాయణ, ఆరేటి అనిల్, ఆరేటి అది నారాయణ, కోయ దొరబాబు, ఆరేటి కాసు, ఆరేటి రాము, రేటు ప్రదీప్, హెచ్ఎం కేవీస్ సాయి రామ్, కోయ నగేష్ బాబు, యాతం వాసు, ఆరేటి అబ్బులు, ఆరేటి కిశోర్, గ్రామస్థులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.





## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ఆలం నరసానాయుడు

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 16 బుక్కరాయసముద్రం:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం జంతలూరు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యుడు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసా నాయుడు, జిల్లా చేనేత బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు, టీడీపీ నాయకులు శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇంటింటికీ వెళ్లి వివరించడం జరిగిందన్నారు.

మహిళలు, రైతులు, యువత, కార్మికులు, వృద్ధులు, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రతి నిర్ణయం తీసుకుంటూ, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. పారదర్శక పాలనతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు అశోక్, సొసైటీ అధ్యక్షుడు కేశన్న, రామానాయుడు, గోపాల్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు







## వరసిద్ధి వినాయక స్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న పొత్తూరి రామరాజు

**నరసాపురం ఆగష్టు 16 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలం చిట్టవరం గ్రామ పరిధిలోని పెద్దపాలెంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను, భక్తులను ఆయన అభినందించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవడంలో దేవాలయాలు శ్రవణ్ కుమార్, నాగిడి రాంబాబు, తిరుమని హేమంత్ తదితరులు ఉన్నారు.





## గోరంట్లలో ఘనంగా 'ది బీస్ట్ క్లాసిక్ రా డెడ్‌లిఫ్ట్' పోటీలు

**జన సముద్రం న్యూస్,ఆగస్టు 16 గోరంట్ల:**

'ది బీస్ట్ క్లాసిక్ రా డెడ్‌లిఫ్ట్ కాంపిటీషన్2026' పోటీలు గోరంట్లలోని ట్రెండ్స్ కి ఎదురుగా ఉన్న ది బీస్ట్ ఫిట్నెస్ సెంటర్లో ఉత్సాహంగా నిర్వహించారు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌పై యువతలో ఆసక్తిని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు.

పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు, ఫిట్‌నెస్ ఆసక్తి ఉన్న యువత పాల్గొని తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించారు. డెడ్‌లిఫ్ట్‌లో భారీ బరువులను ఎత్తేందుకు క్రీడాకారులు ఎంతో పట్టుదల, సాధనతో పోటీపడ్డారు. ప్రతి లిఫ్ట్‌లో క్రీడాకారుల బలం, పట్టు, టెక్నిక్, బ్యాలెన్స్, ఏకాగ్రతకు పరీక్షగా పోటీలు సాగాయి. ప్రేక్షకులు క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ కేరింతలు కొట్టారు.

ఈ పోటీలను ది బీస్ట్ ఫిట్‌నెస్ వ్యవస్థాపకుడు, నిర్వాహకుడు నయాజ్ ఉల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. కో-ఆర్గనైజర్ మరియు ట్రైనర్ సంజయ్, పోటీల నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. క్రీడాకారులకు సరైన శిక్షణ, ఫిట్‌నెస్ పద్ధతులు, డెడ్‌లిఫ్ట్‌లో సరైన టెక్నిక్‌పై అవగాహన కల్పిస్తూ పోటీలను విజయవంతంగా నిర్వహించారు.

డెడ్‌లిఫ్ట్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచిన విజయ్‌కుమార్ రెడ్డి సిల్వర్ మెడల్‌ను సాధించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజయ్‌కుమార్ రెడ్డిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది విజయ్‌కుమార్ రెడ్డి

వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ వంటి క్రీడలు కేవలం శారీరక బలాన్నే కాకుండా క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను కూడా పెంపొందిస్తాయని విజయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించినందుకు ది బీస్ట్ ఫిట్‌నెస్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు, ట్రైనర్లు, క్రీడాకారులు మరియు ఫిట్‌నెస్ అభిమానులు విజయ్‌కుమార్ రెడ్డిని అభినందించారు









జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..
Save Farmers
JANASAMUDRAM.COM
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
సంప్రదించండి..
9494184136